

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం,15 ఏప్రిల్ 2025 | 8

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా


### జిల్లాలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్

# 134వ జయంతి వేడుకలు





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** భారతదేశ ప్రజలందరికీ మహోత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిస్ఫూర్తిగా నిలిచిన గొప్ప మహోన్నతుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డా. బి.ఆర్అంబేద్కర్ 134వ జయంతివేడుకలు జిల్లాలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి న్యాయ శాఖామంత్రి అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఇంద్రపాలెం కూడలి వద్దఉన్నఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్,శాసన మండలి సభ్యులు కర్రిపద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ పట్టణం శాసన సభ్యులు వనమాడి కొండబాబు, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాఉద్యమసంఘాల నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతిసందర్భంగా విశ్రాంతతెలుగు అధ్యాపకులు డా.చిలుకోటి కూర్మయ్య రచించిన అంబేద్కర్‌పై అపోహల సృష్టి..వాటికి సమాధానాలు పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం ఇతర ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

కాకినాడ జగన్నాథపురం సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో చదువుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 956మార్కులు సాధించిన కే.రాజేశ్వరి,917 మార్కులు సాధించిన సీహెచ్ దేవిలను జిల్లాకలెక్టర్,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ డా.బీ.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను మనదైనందిన జీవితంలో ప్రతిరోజు తలుచుకుం టూనే ఉంటామన్నారు. బాల్యం నుంచి ఎదుర్కొన్న కష్టాలు, ఆయన చేసిన పోరాటాలు మనలో నిరంతరం స్ఫూర్తిని

- తరువాయి 2లో..

### తూర్పుగోదావరి జిల్లా సీతంపేట దగ్గర గోదావరిలో

# ఇద్దరు యువకులు గల్లంతు..

- సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి కందుల దుర్గేష్
- ఎస్డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్లు, ఫైర్, మత్స్య శాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో మృతదేహాల కోసం గాలింపు
- గల్లంతైన యువకులు ప్రవీణ్ (15), హర్ష(18)లు నిడదవోలు, రాజమండ్రికి చెందిన వారిగా గుర్తింపు
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ హామీ
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడి



**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** నిడదవోలు పట్టణం చెంచు పేటకు చెందిన ఇద్దరు యువకులుప్రవీణ్ (15),హర్ష(18)లు విజ్జేశ్వరం సమీపంలోని సీతంపేట - మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న

- తరువాయి 2లో..

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తిలోని, ఫైర్ స్టేషన్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక ఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అగ్నిమాపక అధికారి ఆధ్వర్యంలో ఈ అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు.అగ్నిమాపక వారోత్సవ కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వారోత్సవాల్లో భాగంగా ఫైర్ ఇంజన్ ను జండా ఊపి ప్రారంభించారు.ఫైర్ సిబ్బంది గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అగ్నిమాపక పరికరాలను చూపించి వాటిని ఎలా ఉపయోగిస్తారు, ఏ సందర్భంలో ఉపయోగిస్తారని విషయమై ఫైర్ అధికారి ఎమ్మెల్యేకు వివరించారు. ఇప్పుడైనా

- తరువాయి 2లో..

# మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

- బాబాసాహెబ్ అడుగుజాడల్లో మంత్రి సుభాష్
- నిరుపేదలకు రూ.5.3 లక్షలు ఆర్థిక సహాయం అందజేత



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్నవారికి, ఆర్థిక ఇబ్బందుల్లో సతమవుతమవుతున్నవారికి రూ.5.3లక్షలు ఆర్థిక సహాయం అందించి తనమానవత్వం మరోసారి చాటుకున్నారు. రామచంద్రపురం నియోజకవర్గం సత్యవాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరంతనవ్యక్తిగత నిధులు హెచ్చించి పేదలకు రూ.5లక్షల30వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జన్మదినాన్ని

- తరువాయి 2లో..

# ఈశ్వరమ్మ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయిని ఈశ్వరమ్మ జీవిత చరిత్ర ఫ్రమ్ ది ఎర్త్- టూ ది స్కైస్ బుక్ లాంచింగ్ కార్యక్రమంసోమవారంకాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈకార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, రాష్ట్ర అకౌంటెంట్ ఆడిటర్ జనరల్ శాంతిప్రియ,ఈశ్వరమ్మకుమారుడు మేఘాలయ రాష్ట్రానికి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి డా.సంపత్ కుమార్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

- తరువాయి 2లో..

# దేశానికి దేవుడిచ్చిన వరం అంబేద్కర్

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో మరే దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, దేశానికి దేవుడిచ్చిన వరం అంబేద్కర్ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాకినాడ నగరంలో పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగన్నాధపురం కుంతీదేవి పేట, లక్ష్మీ హాస్పిటల్స్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రైతు బజార్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహాలను కొండబాబు ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తికాదని,మనదేశఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింప చేయడానికి స్వయంగా ఆదేవుడు మనకు ఇచ్చిన వరమని, రాజ్యాంగ రచన ద్వారా దేశానికి, ప్రజలకు అందించిన స్వేచ్ఛ, సమానత్వాల వల్లేభారతావని ఖ్యాతి ఖండాంతరాల్లో విలసిల్లుతోందని, ప్రపంచంలో మరే దేశానికి లేని అత్యున్నత రాజ్యాం గాన్ని అంబేద్కర్ గారు భారతీయులకు అందించారని కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం అనే విశిష్ట లక్షణం భారత పౌరులుగా మనం అలవరుచుకున్నామంటే దానికి కారణం అంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ లాంటి మహనీయులేనని, దళిత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వాన్ని, సంతోషాన్ని కాంక్షించి,వారిభవిష్యత్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, పాలకులు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవించి, నడుచుకోవడం వల్లే దేశమంతా ఒకేతాటిపై ఐకమత్యంగా ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆ మహనుభావుని ఆలోచనలు, ఆశయసాధనకు అనుగుణంగా బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, సంతోషం కోసం పాటుపడుతోందని, గత ప్రభుత్వం బాబాసా హెబ్ రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించి, అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలే ప్రధానంగా పాలన సాగించిందని, గత పాలకుల ప్రజాకంటక విధానాలతో విసిగి వేసారిపోయిన రాష్ట్ర ప్రజలు, తమకు అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించే పాలకులే కావాలని భావించి కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని, ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, విశ్వాసాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రగతి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సికోటి అప్పలకొండ, పలివెల రవి అనంత కుమార్, కొల్లా బత్తుల అప్పారావు, అంబటి సత్యనారాయణ, ఏడిద శ్రీను, బుంగా పోలిపల్లి జగన్, నాగరాజు, పెదపూడి కుమార్, బత్తుల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎన్‌జిజివో హెూం నందు ఘనంగా అంబేద్కర్ జయంతి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కాకినాడ ఎపిఎన్‌జిజివో హెూమ్ నందు జిల్లా అధ్యక్షుల గుద్దటి రామ్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మరియు జెఎసి ఛైర్మన్ గుద్దటి రామమోహనరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, అంబేద్కర్ యొక్క జీవితం, ఆ రోజుల్లో కుల వివక్ష, సామాజిక వివక్షలను ఎదుర్కొని ఎన్నో కష్టాలను ఎదుర్కొని చదువుకున్నదీ మరియు అనేక విషయాలను తెలియచేశారు. అలాగే ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలని, సమ సమాజ నిర్మాణానికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి వై.పద్మ మీనాక్షి, కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కార్యదర్శి వై.రామకృష్ణ మరియు స్టేట్ కౌన్సిలర్స్ సత్యమూర్తి, చార్లెస్ పాల్, కాకినాడ యూనిట్ కార్య నిర్వాహక కార్యదర్శి నరేష్, సంయుక్త కార్యదర్శి కె.రమేష్, మహిళా విభాగం కో ఛైర్ పర్సన్ భారతి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# తూర్పుగోదావరి జిల్లా సీతంపేట దగ్గర గోదావరిలో
# ఇద్దరు యువకులు గల్లంతు..

మొదటిపేజి తరువాయి

గజ ఈతగాళ్ళు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయం తో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకాతెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీచేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవయసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు .వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపోయేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మరం చేశామన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాలపై పాఠశాల, కళాశాల స్థాయిల్లోనే అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వెల్లడిం చారు. ప్రతి ఏటాఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉందన్నారు.గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజంలో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రవీణ్ పదో తరగతి, హర్ష ఇంటర్మీడియట్ చదువుతున్నారు. వీరిద్దరూ మరికొం తమంది యువకులతో కలిసి విజ్జేశ్వరం దగ్గర సీతంపేట– మద్దూరులంక సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.నది లోతు తెలియక లోపలికి వెళ్లి మునిగి గల్లంతయ్యారు.గల్లంతైన ఇద్దరు యువకుల్లో ప్రవీణ్ తండ్రి ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. తల్లి కువైట్‌లో ఉంది. వారికి విషయం చేరవేశాం. మరో యువకుడు హర్ష తల్లి రాజమండ్రిలో నర్స్ గా పనిచేస్తుందని తెలిసిందని మంత్రి దుర్గేష్ విషయాలను మీడియాకు వెల్లడించారు ఇలాంటి ఘటనలు హృదయవిదారకమని, ఏ తల్లిదండ్రులకూ తమ కళ్లముందే పిల్లల్ని కోల్పోయే పరిస్థితి రాకూడదని బాధాతప్త హృదయంతో తెలిపారు.

## జిల్లాలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

మొదటిపేజి తరువాయి

నిరూపితమయ్యారు. ఏ సమాజంలోనైనా చదువు మాత్రమే ఎలాంటి పోరాటాలు, సమస్యల నుంచైనా గట్టెక్కించగలదని, చిన్న పిల్లలను ఏ సందర్భంలోనూ చదువుకు దూరం కాకుండా చూడాలని ఆయన తెలిపారు. కాకినాడ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్‌కు సంబంధించి త్వరలోనే నిధులు సమకూర్చుకొని ఆధునీ కరణ పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈసందర్భంగా తెలిపారు.

దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడంతోపాటు రాజ్యాంగఫలాలు అందరికీదక్కాలని లక్ష్యంతో అలుపెరగని పోరాటం చేసిన నిష్కలంకమైన దేశభక్తుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనికాకినాడ పట్టణశాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.ఆయన యొక్కఆశయాలు,ఆలోచనలు భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ వర్గాలలోని అసమానతలను తొలగించాలనే ఉద్దేశంతోనేఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. కాకినాడ పట్టణంలో ఉన్న అంబేద్కర్ భవన్ తిరిగి అందరికీ అందుబాటులో ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కాకినాడలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ఇన్చార్జి జేడీ జి.శ్రీనివాసరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె.సత్యవతి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, వివిధ ప్రజా, ఉద్యమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

మొదటిపేజి తరువాయి

అనుకోని పరిస్థితులలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే స్పందించి ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం ఎన్డీఏ నాయకులు, అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

మొదటిపేజి తరువాయి

పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేయడంపట్ల నియోజకవర్గ ప్రజలు హర్షాతి రేకాలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదల పక్షాన నిలబడి ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్ ను కూటమి పార్టీ నాయకులు, దళిత సంఘాల నేతలు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పేదల పట్ల కనికరం చూపి తన వ్యక్తిగత సహాయాన్ని అందించడం రామచం ద్రపురం నియోజవర్గ చరిత్రలోఇదేప్రథమమని కొనియాడు తున్నారు ఈకార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సత్యవాడ, ద్రాక్షారామ, అముజూరు, పే కేరు,రాజబాబు నగర్, ఉండూరు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

మొదటిపేజి తరువాయి

రామకృష్ణారెడ్డి, మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు, అమలాపురం మాజీ ఎంపీ బుచ్చి మహేశ్వరరావు, పాఠశాలవిద్యాశాఖ ఆర్జేడీ జీ.నాగమణి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ఫ్రమ్ ది ఎర్త్– టూ ది స్కైస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, ఈశ్వరమ్మ దగ్గర విద్యనభ్యసించిన విద్యార్థులు ఆమెను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున ఈశ్వరమ్మ వంటి గొప్ప వ్యక్తుల యొక్క జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప శు భపరిణామని అతిథులు ఆమెను కొనియాడారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు మంగాకుమారి, ప్రకాష్, జమీమా, ప్రముఖ పారిశ్రామికవేత్త డా.సత్య శ్రీ, శాస్త్రి, మంజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాలను ఆచరించాలి**
**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే కూటమి ప్రజా ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. అంబేద్కర్ దూరదృష్టితోనే నేడు మనమంతా స్వేచ్ఛగా సమాజంలో బతకగలుగుతున్నామని అభివృద్ధి ఫలాలు పొందుతున్నామన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జగ్గంపేట అంబేద్కర్ కాలనీ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ పర్యవేక్షణలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ జ్యోతుల నెహ్రూ దళిత బంధువు అని దళితులను రైతులను చేయాలని 78 ఎకరాల భూమి దళితులకు అందించిన ఘనత నెహ్రు కె దక్కుతుందని జగ్గంపేట నియోజకవర్గం లో కుల మతాల కతీతంగా జ్యోతుల నెహ్రూ పరిపాలన సాగుతుందని అన్నారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని ఆయన కాంస్య విగ్రహాన్ని జగ్గంపేట సెంటర్లో ఏర్పాటు చేస్తానని ఈదేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటువంటి బాటలో నడవాలి అని బీద, బడుగు, బలహీన వర్గాలు, తాడిత, పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. రాజ్యాంగం భారతదేశ ఔన్నత్యాన్ని పెంచిన డా.అంబేద్కర్ మన దేశంలో పుట్టడం, మన అందరికీ ఆదర్శనీయులు కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతమన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడి 134వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, సాంబత్తుల రాజేష్, మురారి రవికుమార్, తుమ్మల కిషోర్, ఎలగపల్లి ఎర్నస్ట్ రాజు, పడాల చంటిబాబు, కడితి లాజర్, పోతుల జాను, వీధి శ్రీనివాస్, కందరాడ చంద్రరావు, మెల్లిమి శేఖర్, సింగర్ల నూకరాజు,చేవా వెంకటేశులు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ,మేజర్న్యూస్ :** కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ వద్ద సాంఘికసంక్షేమశాఖకు చెందిన డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ కళాశాల బాలుర వసతి గృహాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సాంఘిక సంక్షేమం,ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతోకలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆవరణంలో ఉన్న డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వసతి గృహంలో రూ.29.75లక్షల నిధులతో చేపట్టిన ఆధునికీకరణ పనులను, రూ.95లక్షలనిధులతో నిర్మించిన కిచెన్, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు మరింత దృష్టి పెట్టి మిగిలిపోయిన చివరి దశ పనులను సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావలన్నారు. అవసరమైన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమశాఖ ఇన్చార్జి జేడీ జి.శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ ఆర్.జయరావు,డీఈ కె.వెంకటరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలి





కాకినాడ, మేజర్న్యూస్ : అగ్నిప్రమాదాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్టు విస్తృత అవగాహన కల్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20వరకు అగ్ని సురక్షిత భారతదేశానికి ఐకమత్యం ఇవ్వండి అనేఇతివృత్తంతో నిర్వహిస్తున్న అగ్నిమాపకవారోత్సవాల్లో భాగంగా సోమవారం కాకినాడ రామా రావుపేటలో ఉన్న జిల్లా అగ్నిమాపక కేంద్ర కార్యాలయం ప్రాంగణంలో అగ్నిమాపక వారోత్సవాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాద సమయాలలో ప్రజల ప్రాణాలు, ఆస్తులు రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలందరు అవగాహన కల్పించుకొని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణ ప్రజలందరి బాధ్యత అని ఆయన తెలిపారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, గ్యాస్ లీకేజీ అవ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం, విద్యుత్ వైరింగ్ను భద్రంగా నిర్వహించడం, భవన నిర్మాణంలో ఫైర్ సేఫ్టీ పాటించడం, గృహాలలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవగాహనతో ప్రజలు ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో అమరులైన సిబ్బందికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నివాళులు అర్పించారు. అనంతరం కాకినాడ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావు గత సంవత్సరం తమ శాఖ కార్యకలాపాలను, సిబ్బంది నిర్వహించిన బృహత్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం వారోత్సవాలు సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ఏర్పాటు చేసిన రక్తదాన సిబిరాన్ని, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రారంభించారు. అదేవిధంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసి వివిధ అగ్నిమాపక పరికరాలు, రెస్క్యూ పరికరాల పనితీరును వివరించే ప్రదర్శనను ఆయన తిలకించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారులు వి.సుబ్బారావు, బి.ఏసుబాబు, సూపరిండెంట్ వినాయక, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**- ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన సూచించిన మార్గాలే నేటికీ దిసానిద్దేశం చూపిస్తున్నాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయకోవిధుడు, రాజనీతిజ్ఞునుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అని, భారత రాజ్యాంగ నిర్మాణాన్ని రూపొందించే డ్రాఫ్టింగ్ కమిటీ, కమిషన్ చైర్మన్ గా ఎన్నుకోబడి, కమిటీలో మిగిలిన సభ్యులు తప్పుకున్నప్పటికీ తన వ్యవహార జ్ఞానంతో రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలోని నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, తెలుగు మహిళలు,అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరివర్తన స్థలంలో అంబేద్కర్‌కి నివాళులు అర్పించిన తుమ్మలపల్లి రమేష్




**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** జగ్గంపేట టౌన్ రాజముండ్రి వెళ్లే రహదారి పక్కన ఉన్న పరివర్తన స్దలంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ముందుచూపు వలన భారతదేశంలో దళిత బడుగు బలహీన వర్గాల వారందరికీ సమాన హక్కులు లభించాయని అధికారంలో భాగస్వామ్యం అవకాశం దక్కిందని అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని ముఖ్యంగా దళిత బలహీన వర్గాల వారు అర్థం చేసుకొని అధికారాన్ని కైవసం చేసుకున్న నాడే ఈ వర్గాలకు నిజమైన అభివృద్ధి సంక్షేమం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణ శేఖర్,పులి ప్రసాద్, మేడిబోయిన శ్రీను, రాజనాల శ్రీను, సూరపు రెడ్డి నరేష్, కురుముల్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాసు, దళిత సోదరులు, జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా హాజరయ్యారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


**- ఎస్సై చిన్నబాబు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** యువత చెడు వ్యస నాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని జడ్డంగి ఎస్ ఐ చిన్న బాబు అన్నారు. మండలంలోని చైతన్య నగర్ గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలపై గ్రామస్తులకు ఎస్ ఐ అవగాహన కల్పించారు. గంజాయి, ఐడి యారక్ జోలికి పోరాదని, బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేది లేదని, అలానే యువత క్షశని కావేశానికి లోనై ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఏమైనా ఉంటే తల్లిదండ్రులు గాని పోలీసులు దృష్టి గాని తీసుకురావాలి అన్నారు. సైబర్ నేరాల గురించి, అలానే శక్తి యాప్ గురించి వివరించారు.

# గౌరీ నాయుడుకి యువ సాహితీ పురస్కారం

**- ఘనంగా సన్మానించిన**
**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రచయితల సంఘం**



**అమలాపురం,మేజర్న్యూస్ :** యువ సాహితీవేత్త, రచయిత, విశ్లేషకుడు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్ పిఠాపురం పట్టణానికి చెందిన డాక్టర్ కిలారి గౌరీ నాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో యువ సాహితీ పురస్కారం అందుకున్నారు. కోనసీమ రచయితల సంఘం మరియు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో అమలాపురంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో గౌరీ నాయుడు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. సామాజిక, సాంస్కృతిక చైతన్య సాహిత్యం అనే అంశంపై కవిత గానం చేశారు. అభ్యుదయ గీతాలను కూడా ఆలపించి ప్రేక్షకులను అలరించారు. మాతృభాష, సంస్కృతి, సాహిత్య, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి సాహిత్య సంస్థల ద్వారా సాహిత్య వ్యాప్తికి గౌరీ నాయుడు చేస్తున్న విశేష కృషి కి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే అనేక కార్యక్రమాలు విద్యాసంస్థల్లో నిర్వహించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, పరిశోధన ,కళా రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ ప్రతాప్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు సిహెచ్.లలిత, ఆంధ్రప్రదేశ్ తెలుగు అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహమూర్తి, కోనసీమ రచయితల సంఘం ప్రతినిధులు బి.వి.వి.సత్యనారాయణ, పార్థసారథి, రమావతి, తదితరులు గౌరీ నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. 32 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక నన్ను సత్కరించడం జీవితంలో మరిచిపోలేని ఒక అపూర్వ సన్నివేశంగా మిగిలిపోతుందని గౌరీ నాయుడు పేర్కొన్నారు. సాహిత్య రంగంలో కృషి చేయడానికి సహకరించిన సాహిత్య గురువులకు, విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నెల్లిపాక గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

ఎటపాక, మేజర్ న్యూస్ : అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది. అనంతరం ముప్పాళ వెంకయ్య జ్ఞాపకార్థం, ఆయన కుమారుడైన ముప్పాల శ్రీధర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఆ చలివేంద్రాన్ని మండల టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముప్పాల శ్రీధర్ గత కొంతకాలంగా పెరుగుతున్న ఎండలకు అనుగుణంగా, బాటసారుల, ప్రయాణికులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ముప్పాల శ్రీధర్ నెల్లిపాక గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఆయన సేవలను నెల్లిపాక గ్రామ ప్రజలు మరువలేనిగాని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, మాజీ జిల్లా రైతు అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు,



ముప్పాళ చిన్న వెంకయ్య, నలాజల వెంకటేశ్వర రావు, యర్ర మహేష్, కర్రీ హేమంత్, ఇంటి గిరి ప్రసాద్, వంగవీటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'అంబేద్కర్' కాంస్య విగ్రహం ఏర్పాటుకు సహాయం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రధాన కూడలిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పేందుకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ దంపతులు తమవంతుగా రూ.99,999లు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. రంపచోడవరం సెంటర్లో ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రంపచోడవరంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సెంటర్లో మానవ హారంగా ఏర్పాడి జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఉన్నత చదువులు చదివి ఎంతో గొప్ప నాయకుడు అయ్యారనన్నారు. భారత రాజ్యాంగం ప్రకారంగా అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించాలని లక్ష్యంతో పని చేశారన్నారు. ఆయన కలలుగన్న రాజ్యంలోనే మనమందరం ఉన్నామని చెప్పారు. గ్రామంలో దళితులు, గిరిజనులు విజ్ఞప్తి మేరకు అంబేద్కర్ నూతన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు తమవంతుగా రూ.99,999లు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, సబ్ డిఎఫ్ఓ టి.అనూష, తాసిల్దార్ రామకృష్ణ, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, దళిత, గిరిజన, ఉద్యోగ, సామాజిక సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో భారత రాగజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కుండా అన్నపూర్ణ, ఎంపీడీవో వెంకట్రామన్; ఆత్రేయపురం పెద్దపేట, చిన్నపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మెర్లపాలెంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన 134 అడుగుల ఫ్లెక్సీ విశేషంగా ఆకట్టుకుంది. గ్రామ సర్పంచ్ మెర్ల రాముతో పాటు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం గ్రామ సచివాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పలువురు నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి గ్రామసభ నిర్వహించారు.

## ఐటిడిఏ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**చింతూరు మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి, ఐ.టి.డి.ఏ. ఆద్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ప్రాజెక్టు అధికారి మరియు అధికారులు డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటమునకు పూలమాలలు వేయడం జరిగినది. మరియు ఆయన సేవలు స్మరించుకోవడం జరిగినది. ప్రాజెక్టు అధికారి మాఢ్లాడుతూ, ఆయన విద్యాబాసం, అంటరానితనం గురించి, కులనిర్మూలన పట్ల, భారత రాజ్యాంగ రచనలో ఎదుర్కొన్నా కష్టాలు, సవాలు గురించి, ఆయన నిర్వహించిన భాద్యతల గురించి తెలియపర్చారు, భారత రాజ్యాంగం మూలాలలో మార్పులు చేయడానికి వీలు లేని విధముగా ముసాయిదాలు చేశారని, అదే డా. బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనము గురించి తెలియపర్చారు. ఈ కార్యక్రమములో ఏపిఓ (టిడబల్యూ), పి.జగన్నాధరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కే.జి.బి.వి. విద్యార్థులు పాల్గొన్నారు.

## చిర్ల జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా జగ్గిరెడ్డి ని నియమించిన సందర్భంగా సోమవారం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్, కర్రి పాపారాయుడు, కుంచె రమణారావు, నేతలు తదితర నాయకులు సోమవారం గోపాలపురం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్వగృహానికి చేరుకుని పూలమాలలు సాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోగలం

- అవకాశాలు అందిపుచ్చుకొని అంబేద్కర్, జగజీవన్ రామ్, జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగించాలి
- నమస్కారం చేయడం ద్వారా వారికి కృతజ్ఞత కలిగి ఉండాలి
- సంయుక్త కలెక్టర్ ఎస్ చిన్న రాముడు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏప్రియల్ 12 న విడుదల చేసిన ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాల్లో తూర్పు గోదావరి జిల్లా నందలి సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాములు మాట్లాడుతూ వివిధ గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి పూర్తి చేసుకొని కళాశాల విద్యను అభ్యసించి తూర్పుగోదావరి జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహలలోని విద్యార్థులు సాధించిన ఫలితాలలో బాలికలు ముందంజలో ఉండడం అభినందనీయం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వలన నేడు స్వేచ్ఛగా విద్యను అభ్యసిస్తూ స్వేచ్ఛగా జీవిస్తున్నామని, అందుకు కృతజ్ఞత గా,నమస్కారం చేయడం ద్వారా వారికి కృతజ్ఞత తెలియ చెయ్యాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు కోరారు. ఈసంవత్సరంలో మొదటి ఇంటర్మీడియేట్ సంవత్సరం గాను అత్యధిక మార్కులు గోలి మౌనిక 423/500, (సాం ఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం-2,రాజమహేం ద్రవరం), ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరంగాను అత్యధిక మార్కులు సాధించిన మద్దల సుశీల 910/1000, (సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం-2,రాజమహేంద్రవరం) విద్యార్థినులు సాధించారని వారికి అభినందనలు తెలియచేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, వసతి గృహాల నిర్వాహకుల కృషి చెయ్యడం జరిగిందని తెలిపారు. తదుపరి వచ్చే విద్య సంవత్సరంలో ఇంకా మెరుగైన పలితాలు సాదించేలా కృషి చేస్తామని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎంఎస్ శోభారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యం.యస్. శోభారాణి, అదనపు ఎస్పీ మురళీకృష్ణ ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం దాతల సహకారంతో చీరలు పంపిణీ చేయడం జరిగింది.

### ఆదిత్య డిగ్రీ కళాశాలలో

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమస్త భారతీయులకు మార్గదర్శకమని అన్నారు. అంబేద్కర్ బోధించిన త్రి సూత్ర పథకం హక్కుల సాధనకు, పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. తాను పడ్డ కష్టాలు భవిష్యత్ తరాలు పడకుండా తగు చట్టాలను పొందుపరచిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు తెలుసుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి సాగిస్తున్న ఫాసిస్ట్ దాడులను ప్రతిఘటించండి




కాకినాడ,మేజర్న్యూస్ : డాక్టర్బి.ఆర్అంబేద్కర్ 135వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కచేరిపేటలో గల ఐఎఫ్టియు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ఉమ్మడి జిల్లా కార్యదర్శి జే.వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. రాజ్యాంగంలోని గణతంత్ర, లౌకిక, సామ్యవాద భావాలపై బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుందని, అలాగే పౌర, ప్రజాస్వామ్య హక్కుల పైన దాడి సాగిస్తుందని తీవ్రంగా విమర్శించారు. మనువాద కార్పొరేట్ ఫాసిజం కారణంగా దళితులకు, మహిళలకు, ఆదివాసీలకు, మైనార్టీలకు దేశంలో రక్షణ లేదని, మనువాద కార్పొరేట్ ప్యాసిజానికి దానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా, కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతుందని, నిరుద్యోగం, పేదరికం, అసమానతలను పెంచి పోషిస్తూ, దేశ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందని విమర్శించారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశ ప్రజలపై పన్నుల భారం, ధరల భారం పెరిగిందని, కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పిస్తూ, రుణాల రద్దు చేస్తూ, ప్రజల సంక్షేమానికి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వానికి అంబేద్కర్ జయంతి జరిపే అర్హత లేదని, రాజ్యాంగాన్ని కచ్చితంగా అమలు చేసే వారికే అంబేద్కర్ జయంతి జరిపే అర్హత ఉంటుందని వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ బిజెపి అనుసరిస్తున్న మనవాద కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాగుల రఘువులు, ఐఎఫ్టియు నాయకులు బంగారు సత్యనారాయణ, కే.నరసింహ, బొడ్డు సత్యనారాయణమూర్తి, జీ.దుర్గారావు, ఎల్లారం, చందర్రావు, తాతారావు, వడ్డీకాసులు, మహేష్, రాఘవ, రాజేష్, సత్తిబాబు, సాయి, బంగార్రాజు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో నేపాల్, బంగ్లాదేశ్ న్యూ ఇయర్ వేడుకలు




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ విభాగం ఆధ్వర్యంలో నేపాల్, బంగ్లాదేశ్ న్యూ ఇయర్ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఇంటర్నేషనల్ రిలేషన్ డైరెక్టర్ పరంజిత్ సింగ్,సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ మహ్మద్ సమీమ్ జాఫర్, మరియు మేనేజర్ ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ పవన్ కుమార్ల నేతృత్వంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేపాల్, బంగ్లాదేశ్లకు చెందిన విద్యార్దులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా దేశాల జాతీయ గీతాలతో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఆదిత్య యాజమాన్యం వారు విద్యార్ధులకు వారి,వారి సంప్రదాయ వంటకాలతో చక్కటి విందునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేపాల్ మరియు బంగ్లాదేశ్కు చెందిన విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు గ్రామంలో అంబేద్కర్కి నివాళులు అర్పించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి,మేజర్న్యూస్:** ఉప్పలపాడు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మల పల్లి సాయిగుణ శేఖర్, మేడిబోయిన శ్రీను, వెంకన్నబాబు దళిత సోదరులు,జనసేననాయకులు కార్యకర్తలు ప్రజలుభారీగా హాజరయ్యారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జీవించాలి

– రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్



**రాజానగరం,మేజర్న్యూస్ :** ప్రపంచంలోని అన్ని దేశాలలో కొనియాడబడుతున్న మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడు అని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత పయనించాలని రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ అన్నారు. సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయం ఆవరణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానివానిగా ఆరంభమైన అంబేద్కర్ అందరి వాడిగా ఎదిగి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు. అంబేద్కర్ కు విద్యపై ఉన్న ఆసక్తితో బొంబే, కొలంబియా, లండన్ యూనివర్సిటీలలో ఉన్నత విద్యను అభ్యసించారని చెప్పారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా భారతదేశానికి ఎనలేని కృషి చేస్తారని తెలిపారు. స్త్రీ విద్యకు ఎక్కువ ప్రాధన్యతనిచ్చారని, ఆదికవి నన్నయ యూనివర్సి టీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది స్త్రీలు ఉండటం హర్షనీయమన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ నినాదంలోని అర్థాలను తెలియజేసారు. విద్య, విజ్ఞానానికి సంబంధించి అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలని చెప్పారు.

వివాదాలు, విభేదాల వైపు కాకుండా మంచిని స్వీకరించి, దానిని అనుసరించి జీవించాలన్నారు. వివిధ, జాతులు, మతాలు ఉన్న భారతదేశానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిక్సూచిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాలను నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఏప్రిల్ 14 నుండి 20 వ తేదీ వరకు "అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి" అనే ఇతివృత్తంతో అగ్ని మాపక సేవల వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో వారోత్స వాలకు సంబంధించిన కరపత్రికను సోమవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆపత్ సమయాలలో ప్రజల ప్రాణాలను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రజలందరూ అవగాహన పెంపొందించుకొని, ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ ప్రజలందరి బాధ్యతని కలెక్టర్ తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు పౌరుల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో వారం రోజులపాటు జిల్లావ్యాప్తంగా ముఖ్య మైన ప్రదేశాలలో జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు డెమో ప్రదర్శనలు నిర్వహించడం, విద్యాసంస్థలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్యాస్ లీకేజీలు అవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, విద్యుత్ వైరింగ్‌ను భద్రంగా నిర్వహించడం, భవన నిర్మాణంలో ఫైర్ సేఫ్టీ ప్రమాణా లు పాటించడం వంటివి చేపట్టడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక అధికారులకు 101 ద్వారా ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అంతకుముందు దేశవ్యాప్తంగా వివిధ విపత్తులు మరియు అగ్ని ప్రమాదాల ను నివారించే సమయంలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక శాఖ అధికారులను స్మరించుకుంటూ అమలాపురం అగ్నిమాపక కేంద్రంలో స్టేషన్ అగ్నిమాపక అధికారి కె.వి.మురళి కొండబాబు ఆధ్వర్యంలో జిల్లా విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక అధికారి ఎన్.పార్థసారథి ముఖ్యఅతిథిగా స్మృతి పెరేడ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషా ంతి, జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.పార్థసారథి, అమలాపురం స్టేషన్ అగ్నిమాపక అధికారి కె.వి.మురళి కొండబాబు, కొత్తపేట స్టేషన్ అగ్నిమా పక అధికారి పి.శ్రీనివాస్, అమలా పురం, ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రముల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ఘనంగా 'బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి' వేడుకలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక రంగరాయ వైద్య కళాశాలలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కాకినాడ ఐడిఎ సభ్యులు పూలమాలలు వేసి ఘనమైన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లో ఏప్రిల్ 14, 1891న జన్మించిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడిగా పరిగణించబడతారని, ప్రతి సంవత్సరం, ఏప్రిల్ 14న ఆయన జయంతిని దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిగా జరుపుకుం టారని అన్నారు. బాబాసాహెబ్ తన సమాజం ఎదుర్కొన్న దారుణాలు మరియు వివక్షను ప్రత్యక్షంగా చూసారని, ఆయన దళితుల హక్కుల కోసం పోరాడారని, 1932లో పూనా ఒప్పందంపై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఇది దళితులకు శాసనసభలలో ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించిందని తెలిపారు. ఈ ఏడాది (2025) 135వ జయంతి సంద్భంగా ఆ మహానుభావుడి సేవలను స్మరించుకునేందుకు, ఘన నివాళులు అర్పించేందుకు యావత్ భారతదేశం సిద్ధమవుతుందని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా మనమందరం అసమానతలు వీడి ఐకమత్యంతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా.సాయికార్తీక్, డా.శ్రీవల్లి, డా.యేరూష, డా.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** భారతరత్న, భారత రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి లో ఘనంగానిర్వహించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ జయం తిని పురస్కరించుకొని అల్లూరు జిల్లా ఎంఆర్పి ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జి( అప్పారావు) ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీ నుండి పెద్ద ఎత్తున ఎంఆర్పి ఎస్ నాయకులు, మహిళలు, యువకులు అంబేద్కర్ చిత్రపటాన్ని చేత భూని హైస్కూల్,అల్లూరు జంక్షన్ మీదుగా ఎంపీడీవో ఆఫీస్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు మాదిగ దండోరాతో ర్యాలీగా వచ్చి చేరుకున్నారు. రాజ్యాంగ సృష్టికర్త బోలో అంబేద్కర్ మహారాజ్‌కి జై అంటూ పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు,ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, జనసేన వీర మహిళ పాతర సీతామహాలక్ష్మి, ఆదివాసి జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ, మాదిగ పెద్దలు అయినవిల్లి తాతారావు, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మోర్త బుజ్జి అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా సిఐ సన్యాసి నాయుడు, పెద్దిరాజు, బాలకృష్ణ, ఎంపీపీ, బుజ్జి, సీతామహాలక్ష్మిలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప విద్యా వేత్త, మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎలా పాలించుకోవాలో తెలియని పరిస్థితుల్లో డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ నేతృత్వంలో ముసాయిదా కమిటీ వేసి రాజ్యాంగం రచించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర కీలకమైన దనిమనదేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలిం చడంలో రాజ్యాంగం దిక్సూచిగా పని పని చేస్తుంది అన్నారు.త్యాగశీలి, ప్రజ్ఞాశీలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశం ప్రగతి సాధించడంలో ప్రముఖ పాత్ర వహించారుఅన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మోహన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. మండలానికి చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలానే మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ రమణి పూలమాలలువేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, జనసేన నాయకులు మూర్తి, అచ్చా రావు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాలు అర్పించారు.

# నోటి పరిశుభ్రత ముఖ్యం



కాకినాడ,మేజర్‌న్యూస్ : సరైన నోటి పరిశుభ్రత విధానాలను అనుసరించడం వలన జీవితాంతం సహజ దంతాలను కాపాడుకోవచ్చని ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ కె.బి.ప్రియాంక పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. దంతాలను సరైన విధానంలో శుభ్రపరచకపోతే ఆహార కణాలు నోటిలోనే మిగిలిపోయి దుర్వాసన వస్తుందన్నారు. అతి వేడి, అతి చల్లని పదార్థాలు తీసుకోవడం వలన దంతాలపై ఉండే ఎనామిల్ దెబ్బతింటుందని అన్నారు. బలంగా బ్రష్ చేసినా ఎనామిల్ దెబ్బతింటుందని అన్నారు. దీని నివారణకు గాను మృదువైన టూత్ బ్రష్ తో దంతాలను శుభ్రపరచాలని డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, కోశాధికారి పి.వి.రాఘవరావు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో అంబేత్కర్ జయంతి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** శాఖా గ్రంథాలయం రామకృష్ణారావుపేట కాకినాడ లైబ్రరీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు గంధాల అధికారి కే.రమేష్ బాబు, పాఠకులలో పెద్దవారైనా పి.సందీప్, విశ్వనాథం,పాఠకులు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేత్కర్ గురించి, ఆయన రచించిన రాజ్యాంగం గురించి, అంబేద్కర్ గొప్పదనం గురించి మాట్లాడారు.

## దివ్య జ్యోతి స్వరూపం భగవాన్ రమణ మహర్షి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మౌన సందేశం ద్వారానే ఆత్మ జ్ఞానాన్ని, చిత్త శాంతిని భక్తులకు అనుగ్రహించిన దివ్య జ్యోతి స్వరూపుడు భగవాన్ రమణ మహర్షి అని ఆధ్యాత్మికవేత్త ఓం నమశ్శివాయ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రమణ మహర్షి వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనీ గురించి నీవు తెలుసుకోవడమే జ్ఞానమని చెప్పిన భగవాన్ రమణ మహర్షిని పరబ్రహ్మ స్వరూపంగాఆధ్యాత్మికప్రపంచంఅంతా ప్రస్తుతిస్తుం దని ఓం నమశ్శివాయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కలిగి ఉండాలి

**– సిఐ అప్పారావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు**



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** భారతీయులందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ప్రత్తిపాడు సిఐ సూరి అప్పారావు,రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు.రౌతులపూడిలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. 134వ అంబేద్కర్ జయంతిని వేడుకను జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో బర్రె రాజేశ్వరరావు ఘనంగా నిర్వహించారు.అనంతరం సిఐ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదర భావాన్ని కలిగి ఉండి భారత రాజ్యంగాన్ని గౌరవించాలని అన్నారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ నేను విగ్రహాల్లో లేను పుస్తకాలలో ఉన్నాను అన్నా ఆయన మాటలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దయవల్ల రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించబడ్డాయని అన్నారు.భారతీయులకే కాక ప్రపంచంలోనే విజయానికి సూచిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కుల,మతం బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు గమనించాలి అన్నారు.ఇంటర్మీడియట్లో ఫస్ట్ ర్యాంకులో పాస్ అయిన మార్తి ఉషారాణి,వడ్డీ ఐశ్వర్య, కంచర్ల నవదీఫ్ ముగ్గురు దళిత విద్యార్థులకు తన సొంత నగదును 3000 రూపాయలు చొప్పున ఆర్థిక సాహాయం అందించి అభినందించారు.దళిత నాయకులు బర్రె రాజేశ్వ రావు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే మన దేశ ఆర్థిక పురోభివృద్ధికి సాధ్యం అన్నారు.దేశ పెద్దలు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే మరో టెర్రరిస్ట్ దేశంగా భారతదేశం ముద్ర పడుతుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజ్యలక్ష్మి జై భీమ్ యూత్ సభ్యులు ప్రజా ప్రతినిధులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి

**- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భారత రత్న డా బిఆర్ అంబేద్కర్ నేటి, భవిష్యత్ తరాలకు ఆదర్శం స్ఫూర్తి , ఆయన ఆశయాలు కొనసాగించడం నిజమైన ఆయనకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ కర్తేకాక మంచి దార్శికుడు, సమ సమాజ స్థాపన కర్తగా నిలిచారని, ఆయన ఆశ యాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయని ఆమె అన్నారు. మనుషులందరికి సమానత్వం, సమన్యాయం చేయాలని ఉద్దేశంతో రాజ్యాంగాన్ని నిర్మించారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ చిన రాముడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగాగా కుల మతాలు అనే విభాగాలు లేకుండా అందరూ ఒక తాటిపై నడవాలని ఆయన తెలియజేశారు. భారత పౌరులుగా ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థులైన నాయకులను ఎన్నుకున్న రోజునే ప్రజాస్వామ్యంకు జీవం పోస్తుందన్నారు. మనిషికి ఎన్ని కష్టనష్టాలు వచ్చినప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత చదువులు చదువుకున్న వారే ఉన్నత స్థానంలో నిలుస్తారని అందుకు ప్రతి ఒక్కరు కృషితో శ్రమించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ నాయకుడు అని ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలబెట్టాలని లక్ష్యంతోనే ఆయన రాజ్యాంగంలో కొన్ని అంశాలను పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి నరసింహా కిషోర్ మాట్లా డుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలం దరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు అంబేద్కర్ జయంతిని ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరు పాటించి ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన అన్నారు. రోజు అటువంటి మహానేయుడిని స్మరించుకుంటున్నామంటే ఆయన రచించిన రాజ్యాంగం యొక్క గొప్పతనమే అన్నారు. అంతకు ముందు వై జంక్షన్ నుంచి గోకవరం బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలినీ జాయింట్ కలెక్టర్, అదనపు ఎస్పీ, ఆర్డీవో తదితరులు ప్రారంభి ంచడం జరిగింది. కళాశాలల, పాఠశాలల, వసతి గృహాల విద్యార్థులతో, స్వచ్ఛంద సంస్థలు,కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి నరసింహా కిషోర్, అదనపు ఎస్పీ మురళీకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అదనపు కమిషనర్ పి వి రామలి ంగేశ్వర రావు,మాల కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, మాదిగ కార్పొేంషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, ఎస్సీ,ఎస్టీ, బిసి సంఘాల నాయ కులు, ప్రతినిధులు రాష్ట్ర నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, స్థానిక నాయకులు కోరుకొండ చిరంజీవి, దారా యేసు రత్నం, జంగం సుబ్బారావు, అద్దాల కుమార్ బాబు, కే కే సంజీవ్ రావు, డా కె. కల్యాణ్, డా. ఝాన్సీ,అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, సంఘ నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతీఒక్కరూ కృషి చేయాలి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది ఆర్వో వేదుల చంద్రశేఖరం, ఆర్ఐ గంగాధర్, సుజాత, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద రహిత సురక్షిత భారతదేశానికి ఐక్యమవుదాం

**- అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం**
**- ఏప్రియల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలు**
**- ఫైర్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** బాంబే డాక్ యార్డులో జరిగిన ప్రమాద ఘటనలోమృతి చెందిన అగ్నిమాపక బ్రిగేడియర్స్ సంస్మరణార్ధం అగ్ని మాపక వారోత్సవాలను ప్రతి ఏటా ఏప్రియల్ 14 వ తేదీ నుంచి నిర్వహించు కుంటున్నామని రాష్ట్ర అగ్నిమాపక డైరెక్టర్ జెనరల్ మాదిరెడ్డి ప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక ఇన్నిస్ పేట లోనీ అగ్నిమాపక కేంద్రం వద్ద అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ప్రజల్లో అవగాహన కల్పించే క్రమంలో స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను జండా ఊపి ఆయన ప్రారంభించారు. తొలుత బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలు నివారించేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముఖ్య లక్ష్యం అగ్నిప్రమాద రహిత సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వడం అని , అందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అగ్ని ప్రమాదాలకి కారకాలు, అందుకు అనుగుణంగా వ్యవహరించాల్సిన విధి విధానాలలో వంట ఇంట్లో గాలి వెలుతురు ఉండేటట్లు చూసుకోవడం, అగ్ని ప్రమాదం గమనించిన వెంటనే ప్రతి ఒక్కరూ ఆయా ప్రదేశాల నుంచి ఆరుబయట సురక్షిత ప్రాంతమునకు వెళ్లాలన్నారు. విద్యుత్ వలన అగ్రి ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే నివారణ చర్యలు తీసుకోవడం కోసం, రాష్ట్ర వ్యాప్తంగా 160 అగ్రిమాపక వాహనాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. తూర్పు



గోదావరి జిల్లాలో రాజమహేంద్ర వరం రూరల్, దేవరపల్లిలలో ఫైర్ స్టేషన్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్ని ప్రమాదాల వల్ల ఇప్పటివరకు రూ.9 కోట్ల 28 లక్షల ఆస్తి నష్టం జరిగిందని, రూ.38 కోట్ల 28 లక్షల రూపాయలు అగ్నిమాపక సిబ్బంది ద్వారా ఆస్తులు కాపా డటం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ఆసుపత్రిలో వాణిజ్య సముదా యాల్లో అగ్ని ప్రమా దాలు జరగ కుండా అరికట్టేందుకు సరిపడా నీటిని, ఫిక్స్డ్ ఫైర్ ఫైటింగ్ ఇన్ స్టలేషన్ నిబం ధనల మేరకు ఎల్ల ప్పుడూ సి ద్ధంగా ఉంచు కోవాలని తెలి పారు. గోదాములు, గ్రామీణ ప్రాంతాలలో, కర్మాగారాలలో గిడ్డంగులలో అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నా మని తెలిపారు. తాత్కాలిక నిర్మాణాలు పందిళ్ళలో అగ్ని నిరోధక స్వభావం గల వస్తువులతోనే పందాళ్ళు నిర్మించుకోవాలని తెలిపారు. ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు ఏప్రియల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలు నిరాహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన మరియు అగ్ని మాపక అధికారి ఎమ్ . మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో అంబేద్కర్ జయంతి



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, గుడివాడ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తెలుగుదేశం గ్రామ ఇన్‌చార్జి చాగంటి జానకిరామయ్య (బుజ్జి), సీనియర్ నాయకులు చాగంటి గోపాలకృష్ణలు పాల్గొని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ చూపిన బాటలో నడవడం మన అందరి బాధ్యతని, సమానత్వం, విద్యా హక్కు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎనలేనిదని, యువత ఆయన స్ఫూర్తిని అనుసరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అంబటి బుజ్జి, కనపర్తి సాయిబాబు, సామ్యేల్, మల్ల సత్తిబాబు, కోన విష్ణు, గుడాల బుజ్జి, గుడాల లచ్చబాబు, పినిపే సత్తిబాబు, వార్డ్ మెంబర్ పినిపే పుల్లయ్య, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు పశువులు మృత్యువాత



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం రాయణ పేట గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదివాసి గ్రామమైన మేడిగట్టు గ్రామంలో పిడుగుపాడు గురై సుమారు మూడు లక్షల విలువ గల పశువులు మృతి చెందాయి. ఆదివారం రాత్రి ఎటపాక మండలంలో భారీ వర్షం కురిసింది. దాంతో పిడుగు పాటుకు గురై 15 పశువులు మృత్యువాత పడ్డాయి. ఆ పశువులే ఆదివాసులకు జీవనాధారం కావడంతో వారి బాధ వర్ణణాతీతం. ఆ ఆదివాసులను రాయనపేట పంచాయతీ సర్పంచ్ బొర్రా అలివేలు, పీసా కమిటీ కార్యదర్శులు పూనెం గోపాల్, గొంది వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆ ఆదివాసులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

# కాకినాడలో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి యూనిట్ సందడి



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడలోని శ్రీ తిరుమల థియేటర్లో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్ర యూనిట్ సభ్యులు సందడి చేశారు. సోమవారం ఉదయం ప్రదర్శనకు చిత్ర నటీనటులు కథానాయకుడు ప్రదీప్ మాచిరాజు, కథానాయకి దీపిక పిల్లిలతో పాటు దర్శకులు నితిన్- భరత్, చిత్ర పంపిణీ దారులు, థియేటర్ యాజమాన్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల థియేటర్లో మధ్యలో కొంతసేపు చిత్ర యూనిట్ సినిమా ప్రదర్శనను తిలకించింది. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు ప్రదీప్ మాట్లాడుతూ చిత్రం పూర్తిస్థాయిలో వినోదాత్మకంగా ఉంటుందని అందువల్ల ఇటువంటి చిత్రాన్ని ప్రోత్సహించి పరిశ్రమ అభివృద్ధి సహకరించాలని ప్రేక్షకులను కోరారు. రివ్యూలు, రేటింగుల కంటే ప్రేక్షకుల చప్పట్లే మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయని చెప్పారు. అనంతరం చిత్ర యూనిట్ సభ్యులను థియేటర్ యాజమాన్యం, పంపిణీదారులు సన్మానించి అభినందించారు. ఈ చిత్రానికి ఆదరణతో పాటు వసూళ్లు కూడా బాగా పెరుగుతున్నాయని యూనిట్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో థియేటర్ యాజమాన్యం గుప్తా, మేనేజర్ శంకర్, ప్రతినిధి వెంకట్, తిరుమల సిబ్బంది పాల్గొన్నారు.

# కారణజన్ముడు, విశ్వ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్





**– జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** భారతదేశానికి దిశ దశ నిర్దేశ మార్గాన్ని చూపిన విశ్వవిఖ్యాత మేధావి భారత దేశ రాజ్యాంగ నిర్మాత, కారణజన్ముడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌అనిడాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు.సోమవారం రావులపాలెంలో కోనసీమ ముఖద్వారం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అంబేద్కర్‌రైట్‌లతో కలిసి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ అటువంటి వర్గంలో పుట్టి ఆనాడు అంటరానితనాన్ని ఎదుర్కొని ఎన్నో అవమానాలు పడి ఈ అవమానాలు నా జాతి ప్రజలు పడకూడదు అనే ఉద్దేశంతో రేయింబగళ్లు కష్టపడి స్వశక్తిగా విద్యను అభ్యసించి ప్రపంచ మేధావిగా పరిగణించబడి స్వాతంత్ర భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించే డ్రాఫ్టింగ్ కమిషన్ చైర్మన్‌గా ఎన్నుకోబడి డ్రాఫ్టింగ్ కమిటీ మిగిలిన సభ్యులు తప్పుకున్నప్పటికిని తన స్వహస్తాలతో రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు హక్కులను అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ స్మృతివనాన్ని నిర్మించి ఆవనంలోనే అంబేద్కర్ రచనలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ యొక్క కృషిని అందరికీ తెలియజేయు ఉద్దేశంతో ఆయన ఆశయాలను ఆలోచనలను ప్రజలకు తెలియచెప్పిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు. అలాగే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భారీ ఎత్తున నిర్వహించారు పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా ఐక్యతతో అన్ని వర్గాల ప్రజలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే అన్ని కార్యాలయం అధికారులు కూడా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద... రావులపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహంనకు ఉపాధ్యాయులు ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాస్టర్ పమ్మి అమృత మాట్లాడుతూ అంబేత్కర్ రచనలు, పోరాటం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ వీరెడ్డి కర్రి, బొక్క ప్రసాద్ సరగుల జ్యోతిబసు, కృష్ణమోహన్ కవి శేఖర్ కుడుపూడి చైతన్య, పమ్మి మరియన్ రాజు, వైవిఎన్‌ఎస్ బాలాజీ, గిరి, సిహెచ్ శ్రీధర్, సోమేశ్వరరావు తదితర ఉపాధ్యాయులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## లౌకిక భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :**లౌకిక భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంస్కర్త, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రంపచోడవరం అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కంభం శాంతిరాజు, జిల్లా కమిటీ సభ్యులు కారం రామలక్ష్మి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ఎంతో గొప్పవి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ ఆశయాలు ఎంతో గొప్పవని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), ఆర్డీఓ కె.శ్రీరమణి, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, పెద్దాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, టిడిపి నాయకులు కొరిపూరి రాజు, తూతిక రాజు, కూటమి నాయకులు, ఎస్‌సి, ఎస్‌టి సంఘాల నాయకులు, సభ్యులు, పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో, రూరల్ గ్రామాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలలో ఎమ్మెల్యే రాజప్ప, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొన్నారు.

# క్వాంటంతో కొత్త యుగం - క్రిఫి కృష్ణారెడ్డి

**– ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్వాంటం దినోత్సవం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ క్వాంటం దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. యూఎస్ సెనేట్ క్వాంటం టెక్నాలజీల వారసత్వాన్ని గుర్తిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) లోప్రపంచ క్వాంటం దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్రిఫీ టెక్నాలజీ సీఈవో కృష్ణారెడ్డి విద్యార్థుల రూపొందించిన సైన్స్ ప్రాజెక్టును సందర్శించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వాంటమ్ సాంకేతికత క్వాంటమ్ భౌతికశాస్త్ర సూత్రాలపై ఆధారపడి ఉంటుంది.ఇది సూపర్‌పోజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి విశిష్ట లక్షణాలను ఉపయోగిస్తుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ వల్ల వేగవంతమైన గణనలు సాధ్యమవుతాయిని కావున విద్యార్థులు అధునాతన టెక్నాలజీని నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ క్వాంటమ్ కమ్యూనికేషన్ సురక్షిత సమాచార మార్పిడికి ఉపయోగపడుతూనే డేటా హ్యాకింగ్‌కు రక్షణగా పనిచేస్తుందని అన్నారు. ఔషధ పరిశోధనలో కొత్త మార్గాలను తెరుస్తూ, వాతావరణ, భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని తెలిపారు.భవిష్యత్తు సాంకేతికతలో క్వాంటమ్ టెక్నాలజీ కీలకపాత్ర పోషించనుంద ని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల నిర్వహించిన సైల్యాం డ్ సైన్స్ ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎన్ కుమార్, తదితర విభాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలి

**– రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ రత్నాకర్**





**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ అన్నారు. శంకవరం మండలం అచ్చంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 134వ జయంతి సందర్భంగా జీవో నెంబర్ 9 తీసుకువచ్చి తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ చేస్తుందని అన్నారు.59 కులాల దళిత బిడ్డలకు దుర్దినమని ఆయన అసహనం వ్యక్తం చేశారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని దళితులపై కుట్ర పూరిత చట్టాలు తీసుకొస్తున్నాయి అని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ అమలు విధానం పరిశీలిస్తే విలన్ తన శత్రువుని చంపేసి తనే ముందు వచ్చి దండ వేసి నివాళులర్పించినట్లు సామెతగా దళితులందరికి బహుమతి అంటూ చాలా గొప్పగా ఉంది అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయానికి మాయావతి, కాన్షీరామ్ స్ఫూర్తికి విరుద్ధమని దేశవ్యాప్తగా ఉన్న ప్రజలందరూ గమనించాలని కోరారు .బోధించు సమీకరించి పోరాడు సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ రాజ్యాంగ ద్వారా హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పులి సుధాకర్ ప్రసాద్,రత్నాలు,చక్రం వంటి దళిత నాయకులు ఉన్నారు.

## టీటీడీ గోమరణాలపై అసత్య ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్న వైసీపీ

**– శాసనసభ్యులు వనమాడి కొండబాబు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజలు మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోమరణాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.కొండబాబు మాట్లాడుతూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి దేవస్థానం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, గోశాలలో ఆవులను చంపేస్తున్నారనీ తప్పుడు ప్రచారం చేస్తూ హిందూ మనోభావాలు దెబ్బతీసేలా కుట్రలు పన్నుతున్నారని, గోసాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని, వృద్ధాప్యం మరియు ఇతర వ్యాధులతో కొన్ని ఆవులు మృత్యువాత పడడం జరిగితే, వాటిని కూడా వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, గో సంరక్షణ గోసాలపై టీటీడీ దేవస్థానం ప్రత్యేక దృష్టి సారించి గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గోసాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే పరిశుభ్రత లేదంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదా న్ని కూడా కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తిరుమల లడ్డు ప్రసాదం నాణ్యత పెంచడం జరిగిందని, అవినీతి అక్రమాలతో టీటీడీ ఖజానాని దారి మళ్లించి, ప్లాస్మా టీవీలు కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, డాలర్ల మాయం వంటి దుశ్చర్యలకు పాల్పడిన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయిని, మత విద్వేషాలు రెచ్చగొట్టి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని కొండబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తలాటం నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, చెన్నంశెట్టి గోవిందరాజులు, జొన్నాడ వెంకటరమణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.